

భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు




# ఇందిరమ్మ రాజ్యంలో కాల్చి చంపుడే కదా..

- కాంగ్రెస్ కాలంలో పోడు భూములు పంచారా.. నీళ్లు ఇచ్చారా..?
- 48,161 ఎకరాల పోడు భూములు పంపిణీ చేశాం
- గిరిజనేతరులకు సైతం పోడు పట్టాలు ఇప్పిస్తాం
- ములుగు, భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్



భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

'కాంగ్రెస్ రాజ్యం వస్తే..ఇందిరమ్మ రాజ్యం తెస్తరట. ఇందిరమ్మ రాజ్యంలో ఏం మంచిగుండె. ఎన్‌కౌంటర్లు, కాల్చి చంపుడు..ఎమర్జెన్సీ పెట్టి జైళ్లో వేసుడే ఉండేకదా.. ఓ బానిస బతుకుల్లా ఉండే'. అని సీఎం కేసీఆర్ అన్నారు. ములుగు, భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులు నాగజ్యోతి, గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. 'కాంగ్రెస్ పాలనలో రైతు బంధు ఇచ్చారా..? కరెంటు ఇచ్చారా..?, మంచి నీరు ఇచ్చారా..? పోడు భూములు పంచారా..? ఇవన్నీ మేం ఇచ్చాం కదా..' అని సీఎం కేసీఆర్ అన్నారు. ములుగు నియోజకవర్గంలో పోడు భూముల సమస్య ఉండేది. 48,161 ఎకరాల పోడు భూములు పంపిణీ చేశాం. భూములు పంపిణీ చేయడంతో పాటు కేసులను ఎత్తివేశారు. రైతుబంధు పెట్టడంతో పాటు బీమా చేయించాం. కొందరు గిరిజనులు కానివారికి కూడా పోడు భూములు ఉన్నాయ్. వాళ్ల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. అది కేంద్రం చేతుల్లో ఉంది. తప్పకుండా ఎన్నికల తర్వాత గిరిజనేతర పోడు భూముల రైతులకు సైతం పట్టాలు ఇప్పిస్తాం' అని అన్నారు.



ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి






ములుగు ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం